# "ధ్యానాము చేద్దాముర్రో ..."

- బ్రహ్మర్షి పత్రీజీ

పల్లవి : ధ్యానాము చేద్దాముర్రో ! అన్నలార !
శ్వాసాను పడ్డాముర్రో !
||2||

1. చరణం : అన్నల్లార ! అక్కల్లార !
అమ్మల్లార ! అయ్యల్లార !
పిల్లల్లార ! పెద్దల్లార !
ధనికుల్లార ! పేదల్లార !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

2. చరణం : శ్వాస మీద ధ్యాస అంట !
అంతే అంతే ధ్యానమంట !!
కొంత కొంత ధ్యానమంట !
ఎంతో ఎంతో లాభమంట !!
లాభాము పొందుదాముర్రో ! అన్నలార !
శ్వాసాను పడ్డాముర్రో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

3. చరణం : శ్వాస అంటే ప్రాణమంట !
ప్రాణమంటె శక్తి అంట !!
శక్తీని పెంచుదాముర్రో ! అన్నలార !
శ్వాసాను పడ్డాముర్రో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

4. చరణం : శ్వాస మీద ధ్యాస పెట్టి,
ప్రాణశక్తినే పట్ట -
పెయ్యంత బాగాయెర్రో ! అన్నలార !
మనసంత హాయాయెర్రో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

5. చరణం : కళ్ళు రెండు మూసి అన్న ,
చేతులు రెండు కలిపి అన్న,
శ్వాస చెంత ఉండాలిర్రో ! అన్నలార !
చింతలన్ని మానాలిర్రో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

6. చరణం : సూది మందు లేదంట !
గోలి మందు వద్దంట !!
పైస ఖర్చు లేదంట !
డాక్టర్ అసలే వద్దంట !!
మన శక్తే మనకంటరో ! అన్నలార !
వేరే దారి లేదంటరో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

7. చరణం : మాంసమంటె హింస అంట !
హింస అంటే పాపమంట !!
పాపమంటె రోగమంట !
రోగమంటె నరకమంట !!
మాంసాము మానాలిరో !!
పాపాము వీడాలిరో ! అన్నలార ! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

8. చరణం : దేహమంటె బట్టంట !
ఆత్మయే మనమంట !!
ఆత్మయే దైవమంట !
దైవమే ఆత్మఅంట !!
మనమే దేవుళ్ళమంటరో ! అన్నలార !
మనదే ఆనందమంటరో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

9. చరణం : కృష్ణుడంటె బుద్ధుడంట !
బుద్ధుడంటె యేసు అంట !!
యేసు అంటె అల్లా అంటా !
అల్లా అంటె కృష్ణుడంట !!
అంతా ఒక్కటే అంటరో ! అన్నలార !
ఒకటే అంతా అంటరో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

10. చరణం : ఒక్కటే జాతి అంట !
ఒక్కటే మతమంట !!
ఒక్కటే లక్ష్యమంట !
ఒక్కటే మార్గమంట !!
ఒకటే శ్వాస అంటరో ! అన్నలార !

ఒకటే ధ్యానామంటరో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

11.చరణం : బ్రతుకంటె ఆట అంట !
బ్రతుకంటె పాట అంట !!
బ్రతుకంటె నాట్యమంట !
బ్రతుకంటె నాటకమంట !!
వైరాగ్యం వద్దంటరో ! అన్నలార !
వైభోగం మనదంటరో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

12.చరణం : ఆత్మ యొక్క ఆత్మంట -
నోటిలోని మాట అంట !
పనికిరాని మాటలంట -
వద్దు వద్దు వద్దంట !!
మాట శుద్ధి వుండాలిరో ! అన్నలార !
ఆత్మ సిద్ధి కలగాలిరో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

13. చరణం : మూడు పూటలు తింటే అంట -
రోగి రోగి రోగి అంట !
రెండు పూటలు తింటే అంట -
భోగి భోగి భోగి అంట!
ఒక పూట తింటేనురో ! అన్నలార !
యోగిరాజు అవుతాడంటరో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

14.చరణం : విత్తు బట్టి చెట్టు అంట !
కర్మ బట్టి ఫలితమంట!!
చెడు చేస్తే చెడు అంట !
మంచి చేస్తే మంచి అంట !!
ధ్యానము చేస్తే జ్ఞానమంట !
జ్ఞానము వస్తే ముక్తి అంట !!
ముక్తీని పెంచుదాముర్రో ! అన్నలార !
శక్తీని పంచుదాముర్రో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

15.చరణం : ఇండియాలోన ధ్యానమంట !
అమెరికాలోన ధ్యానమంట !!
రష్యాలోన ధ్యానమంట !
చైనాలోన ధ్యానమంట !!
యాడనైన ధ్యానమంటరో ! అన్నలార !
ఎక్కడైన ధ్యానమంటరో !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

16. చరణం : ప్రొద్దుగాల ధ్యానమంట !
ప్రొద్దుగ్రుంకి ధ్యానమంట !!
అమావాస్య ధ్యానమంట !
పున్నమి పున్నమి ధ్యానమంట !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

17. చరణం : బడి కాడ ధ్యానమంట !
గుడి కాడ ధ్యానమంట !!
ఇంటి కాడ ధ్యానమంట !
పొలం కాడ ధ్యానమంట !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||

18 . చరణం : ఎండలోన ధ్యానమంట !
వానలోన ధ్యానమంట !!
అడవిలోన ధ్యానమంట !
పిరమిడ్‌లోన ధ్యానమంట !! || ధ్యానాము చేద్దాముర్రో ! ||